అనాది సంప్రదాయాలను కాపాడుకోవాలి

- అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో
- ఘనంగా ఆదివాసీ దినోత్సవం

మహబూబాబాద్ రూరల్: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 9: అనాదిగా వస్తున్న సంప్రదాయాలను కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. శుక్రవారం పట్టణంలోని గిరిజన భవనంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు ప్రత్యేక స్థానం ఉందని, వివిధ వేషధారణ, కట్టుబాట్లు, ఆచార వ్యవహారాల్లో ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకుని ఆధునిక సమాజానికి దీటుగా రాణించాలన్నారు. వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు వినూత్న వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు. రెడ్యాల ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలుర ఉన్నత పాఠశాల, జమాండ్లపల్లి ముత్యాల మ్మగూడెం బాలికల పాఠశాల, పత్తిపాక రోడ్ గిరిజన పాఠశాలలో ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీల వేషధారణలో విద్యార్థులు నృత్యాలు చేశారు. హెచ్ఎంలు పొడుగు నర్సయ్య, కిషన్, ఈరునాయక్ పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆశయాలను సాధించాలి

గంగారం/ గార్ల/ డోర్నకల్/ బయ్యారం/ కొత్తగూడ/ గూడూరు/ తొర్రూరు : కుమ్రంభీం ఆశయ సాధన కోసం ఆదివాసీ బిడ్డల హక్కుల కోసం ఉద్యమించాలని ఆదివాసీ ఉద్యోగ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మూడిగ రాంచందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ఆదివాసీ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మొల్కం లక్ష్మినర్సు ఆధ్వర్యంలో ఆదివాసీ దొర పటేళ్లు, ఆదివాసీ సంఘం నాయకులు, యువత, మహిళలు, విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. వీధుల్లో తిరిగి ప్రధాన కూడలి సెంటర్‌లో కుమ్రంభీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మడగూడలో ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు, ఆదివాసీ ఉద్యోగ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసీ వేషధారణతో డప్పుచప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ ర్యాలీ తీశారు. బస్టాండ్ సెంటర్‌లో కుమ్రంభీం చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షుడు వెంకటరత్నం మాట్లాడుతూ ఆదివాసీలు విద్య, వైద్య, ఉపాధి రంగాల్లో అభివృద్ధి చెందేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఆదివాసీ ఉద్యోగుల సంఘం నాయకులు జెజ్జరి శివకృష్ణ, మొల్కం వీరస్వామి, జెజ్జరి లక్ష్మినర్సు, వెంకటేశ్వర్లు, ఆదివాసీ నిరుద్యోగ సంఘం నాయకులు రాము, ఆనంద్, ఆదివాసీ దొర పటేళ్లు చింత రవి, భూమ్మయ్య, బీరబోయిన సమ్మయ్య పాల్గొన్నారు. కాగా, గార్ల మండల కేంద్రంలోని కుమ్రంభీం విగ్రహం వద్ద ఆదివాసీ టీచర్ ఫెడరేషన్ రాష్ట్ర బాధ్యుడు మోకాళ్ల రామచంద్రం ఆదివాసీ జెండాను ఆవిష్కరించారు. ఆదివాసీ నాయకులు జిగుట వెంకన్న, వీరభద్రం, జోగయ్య, రాము దొర, జబ్బా వీరస్వామి, నాగరాజు, తాటి శివ, కోటేశ్వరి రాంబాబు, లలిత, సారంగ పాణి స్వరూప, రజిత, వెంకట లక్ష్మి, అన్నపూర్ణ పాల్గొన్నారు. డోర్నకల్ మండలం ముల్కలపల్లి జడ్పీ పాఠశాలలో ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివాసీ ఉపాధ్యాయులు పెనక స్వామి, వట్టం సరస్వతిని శాలువాతో సన్మానించారు. హెచ్ఎం రుక్మాంధరావు, ఉపాధ్యాయులు కుసుమ నాగేశ్వరావు, అక్బర్‌ఖాన్, అమీన్, సునీత, భార్గవచారి, సోమేశ్, నసీమా పాల్గొన్నారు. బయ్యారం మండలంలోని బయ్యారం, కొత్తపేట, కాచనపల్లి, కంబాలపల్లిల్లోని కుమ్రంభీం విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మాజీ సర్పంచ్ రమణమ్మ, ముడిగె వజ్జయ్య, పర్కర రాజు, పోలెబోయిన వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ తెల్లం భిక్షం పాల్గొన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువజన, ఉద్యోగ ఆదివాసీ సంఘాల నాయకులు, దొరపటేళ్లు, ఆదివాసీ తుడుందెబ్బ నాయకులు ఆగబోయిన రవి, నర్సింగరావు, భాస్కర్, సారయ్య, చుంచ సారయ్య, మల్లయ్య, పాఠశాల హెచ్ఎం రవీందర్‌రెడ్డి, ఏటీడబ్ల్యూఓ భాగ్యమ్మ పాల్గొన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఆదివాసీలు సంప్రదాయ వేషధారణలో నృత్యాలు, ర్యాలీ తీశారు. కుమ్రంభీం విగ్రహం వద్ద జెండాను ఆవిష్కరణ చేశారు. కుమ్రంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తుడుందెబ్బ, ఆదివాసీల ఉద్యోగులు సంఘం నాయకులు ఈసం సుధాకర్, పొడుగు కృష్ణమూర్తిదొర, బత్తుల శ్రీనివాస్ మాట్లాడుతూ కుమ్రంభీం ఆశయ సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. రేగ వెంకటేశ్వర్లు, దారం స్వామి, అయిలబోయిన సమ్మక్క, పూనెం సమ్మయ్య, బొల్లి సారయ్య, ఊక లక్ష్మణ్, ముఖర్జీ, మోకాళ్ల వెంకన్న, కాక నర్సయ్య, కొట్టెం రవీందర్, దబ్బకట్ల రమేశ్, దాట్ల నాగేశ్వర్‌రావు, రమ, సుజాత పాల్గొన్నారు. తొర్రూరులో కుమ్రంభీం చిత్రపటానికి తెలంగాణ ఎరుకల సంఘం మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నడిగడ్డ శైలజ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములకు హక్కు పత్రాలు మంజూరు చేయాలని కోరారు. ఎరుకల సంఘం మహిళా జిల్లా ఉపాధ్యక్షురాలు నడిగడ్డ మానస, వరిగడ్డ నాగమణి, మాదగాని రమ, తొర్రూరు, దంతాలపల్లి మండలాల అధ్యక్షులు తిరుపతి ఏసు, మానుపాటి సారంగం, పెద్దవంగర కార్యదర్శి మాదగాని వెంకన్న, మాదగాని శ్రీను పాల్గొన్నారు.

గంగారం: మడగూడలో ఆదివాసీ ఉద్యోగులు, నాయకుల ర్యాలీ

డోర్నకల్: ముల్కలపల్లి జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయుడు పెనక స్వామిని సన్మానిస్తున్న హెచ్ఎం, ఉపాధ్యాయులు

బయ్యారం: కాచనపల్లిలో జెండావిష్కరణ

కొత్తగూడ: కుమ్రంభీం విగ్రహం వద్ద నివాళి

గూడూరు: కుమ్రంభీంకు ఆదివాసీల నివాళి

గార్ల: కుమ్రంభీంకు నాయకుల నివాళి


తొర్రూరులో ఎరుకల సంఘం ప్రతినిధులు

ప్లాస్టిక్ నివారణపై ప్రదర్శన

డోర్నకల్, ఆగస్టు 9: మండలంలోని వెన్నారంలో ప్లాస్టిక్ నివారణపై శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. ప్లాస్టిక్ వస్తువుల వినియోగం వల్ల అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువుల వినియోగం తగ్గించాలని సూచించారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి సంపత్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశవర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

'నాగుల పంచమి' పూజలు

పూజలు చేస్తున్న భక్తులు

గూడూరు, ఆగస్టు 9: నాగులపంచమి సందర్భంగా స్థానిక శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో నాగుల పంచమి, తొలి శుక్రవారం రెండూ ఒకే సారి రావడంతో ఆలయాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు పూజలు చేశారు. స్థానిక సనాతన శివాలయంలో శివపార్వతుల విగ్రహానికి, లింగరూపంలో ఉన్న శివుడికి ఆలయ పూజారి సతీష్‌పాండే ఆధ్వర్యంలో పూజలు, అభిషేకాలు చేశారు. నాగేంద్రుడి విగ్రహాలు, పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు.

అంగన్‌వాడీలో పలకల పంపిణీ

తొర్రూరు, ఆగస్టు 9: పట్టణంలోని రిక్షా కాలనీ అంగన్‌వాడీ సెంటర్‌లో విద్యార్థులకు మనవరాలు అద్విత బర్త్ డే సందర్భంగా ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధారావత్ విమల శుక్రవారం పలకలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ లక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డిక్షనరీలు, స్టడీ మెటీరియల్..

స్టడీ మెటీరియల్ అందిస్తున్న ప్రేమలత

పెద్దవంగర, ఆగస్టు 9: మండలంలోని చిన్నవంగర కేజీబీవీలో ఆర్టీసీ తొర్రూరు డిపో కానిస్టేబుల్ జి.ప్రేమలత బర్త్ డే సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు డిక్షనరీలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. తహసీల్దార్ మహేందర్, కేజీబీవీ ఎస్‌వో జి.స్రవంతి, మదర్ వలంటరీ ఫౌండర్ విక్రమ్, సంస్థ ప్రతినిధులు రాజేశ్, చరణ్, సాగర్ పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యా పరామర్శ

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యా

నర్సింహులపేట, ఆగస్టు 9: మండలంలోని బక్కతండా మాజీ సర్పంచ్ గుగులోత్ మగ్గి అత్త సీత(80) గురువారం రాత్రి మృతిచెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ధరంసోత్ రెడ్యానాయక్ శుక్రవారం మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయకులు నెలకుర్తి సత్తిరెడ్డి, జాటోత్ సురేశ్, రెడ్యా, లచ్చిరాం, రైలు, సిరి ఉన్నారు.

టై, బెల్ట్‌ల పంపిణీ

కేసముద్రం, ఆగస్టు 9: మండలంలోని కల్వల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సభ్యుడు సట్ల శివభరత సతీమణి కావ్య బర్త్ డే సందర్భంగా కేక్ కట్ చేశారు. రూ.22వేల విలువైన టై, బెల్ట్‌లను 180 మంది విద్యార్థులకు అందించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు బండారు నరేందర్, లయన్స్ క్లబ్ సభ్యులు రావుల నవీన్‌రెడ్డి, చంద్రశేఖర్, చందా గోపి, యర్నం శ్రీరాములు, లక్కాకుల సత్యనారాయణ, బోగోజు నాగేశ్వరాచారి, బెజ్జం ప్రేమ్‌కుమార్, చింతకరుణాకర్, మారం సమ్మిరెడ్డి, రాపోల్ శ్రీనివాస్, నల్ల కిరణ్, ఆకుల సుధాకర్ ఉన్నారు.

టై, బెల్ట్‌లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

విద్యార్థులకు డైరీల అందజేత

దంతాలపల్లి, ఆగస్టు 9: మండలంలోని దాట్ల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డైరీలను అందజేశారు. మాజీ సర్పంచ్ కొమ్మినేని రవీందర్ విద్యార్థులకు శుక్రవారం రూ.10వేల విలువైన డైరీలను అందించారు. పాఠశాల నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి భూలక్ష్మి, జహంగీర్, ఎల్లమ్మ, లింగయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు మార్గదర్శకులుగా ఎదగాలి

అవగాహన కల్పిస్తున్న ఎస్సై ఉపేందర్

పెద్దవంగర, ఆగస్టు 9: విద్యార్థులు మార్గదర్శకులుగా ఎదగాలని ఎస్సై జి.ఉపేందర్ అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నవంగర కేజీబీవీలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, సైబర్ క్రైంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్‌వో స్రవంతి, ఏఎస్సై విజయ్‌రాజ్, పోలీసు సిబ్బంది ఈర్యానాయక్, సుధాకర్ పాల్గొన్నారు.

తొర్రూరు సీఐగా జగదీశ్

తొర్రూరు, ఆగస్టు 9: తొర్రూరు పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా కె.జగదీశ్‌ను నియమిస్తూ ఐజీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. మల్టీజోన్– పరిధిలోని ఎనిమిది మంది సీఐలకు బదిలీలు చేస్తూ ఉత్తర్వులు వెల్లడించగా రామగుండం కమిషనరేట్ నుండి జగదీశ్ తొర్రూరు పోలీస్‌స్టేషన్‌కు కేటాయించారు.

డీఎంహెచ్‌వోగా మురళీధర్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 9 : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ మురళీధర్‌ను నియామకమయ్యారు. ప్రస్తుత డీఎంహెచ్‌వో కళావతిబాయి ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మురళీధర్‌ను నియమిస్తూ కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు.

రాజోలు, బాల్య తండాలో జ్వరాలు

కురవి, ఆగస్టు 9: రాజోలు, నేరడ శివారులోని బాల్య తండాలో ప్రజలు జ్వరాలతో బాధ పడుతున్నారు. పారిశుధ్య లోపం, దోమలు పెరగడంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడ్డారు. వైద్యులు వెంటనే శిబిరం ఏర్పాటు చేసి రోగులకు పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు సత్కారం

తొర్రూరు, ఆగస్టు 9: పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఇటీవల బదిలీలు, పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులను శుక్రవారం ఎస్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఎస్టీయూ టీఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు చంద్రప్రకాశ్, డి.చంద్రమౌళి, శ్రీనివాస్, రమేశ్, గుంటుక శ్రీనువాస్, హరికృష్ణ చారి పాల్గొన్నారు.

డీఐఈవోను కలిసిన టీజేఎల్ఏ-711 ప్రతినిధులు

డీఐఈవోకు బొకే అందిస్తున్న ప్రతినిధులు

నెల్లికుదురు, ఆగస్టు 9: తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్ల సంఘం–711 ప్రతినిధులు జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి(డీఐఈవో) సీహెచ్ మదార్‌ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా అధ్యక్షుడు నెలకుర్తి.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కందికొండ బాబు, అసోసియేట్ ప్రెసిడెంట్ దేశెట్టి యాకన్న, ఉపాధ్యక్షుడు కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ పెద్దూరి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ ఎన్.సురేందర్, మహబూబాబాద్ గర్ల్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సదానందం, బయ్యారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏర్పుల వీరస్వామి, నెల్లికుదురు సెరికల్చర్ సీనియర్ అధ్యాపకులు ముక్కెర ప్రకాశ్‌బాబు, బయ్యారం ఎకనామిక్స్ అధ్యాపకులు కుమార్ సార్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి పరామర్శ

మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పిస్తున్న శంకర్‌నాయక్

కేసముద్రం, ఆగస్టు 9: మండలంలోని ఉప్పరపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, ఉద్యమకారుడు, సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ అల్ల బీరయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతిచెందాడు. మృతదేహంపై మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చారు. మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, నీలం దుర్గేశ్, కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, సంకు శ్రీనివాస్‌రెడ్డి, కముటం శ్రీను, ఘనపారపు రమేశ్, బండారు గోపి, తమ్మడబోయిన రాజు ఉన్నారు.

పాపన్నగౌడ్ జయంతిని జయప్రదం చేయాలి

తొర్రూరు, ఆగస్టు 9: ఈనెల 24న హైదరాబాద్ రవీంద్రభారతిలో జై గౌడ్ ఉద్యమం ఆధ్వర్యంలో నిర్వహించే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 374వ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జైగౌడ్ ఉద్యమ జాతీయ అధ్యక్షుడు వట్టికూటి రామారావుగౌడ్, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విశ్రాంతి భవనంలో జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ గోల్కొండ కోటను ఏలిన పాపన్నగౌడ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేశ్, గోపా మండల అధ్యక్షుడు రాయిపల్లి యాకయ్య, గౌడ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, కౌండిన్య సహకార పరపతి సంఘం అధ్యక్షుడు నాగపురి అశోక్, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటగిరి కుమార్, కంఠమహేశ్వర సహకార పరపతి సంఘ అధ్యక్షుడు నిమ్మల శేఖర్ పాల్గొన్నారు.

పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాల పోస్టర్లను ఆవిష్కరిస్తున్న గౌడ సంఘాల నాయకులు

ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి

ఆర్ఎంపీలకు అవగాహన కల్పిస్తున్న సీఐ రవికుమార్

మరిపెడ/బయ్యారం/నెల్లికుదురు, ఆగస్టు 9: జిల్లాలోని మరిపెడ, బయ్యారం మండలాల ఆర్ఎంపీలకు పోలీసులు శుక్రవారం కౌన్సెలింగ్ ఇచ్చారు. మరిపెడ మండలంలోని ఆర్ఎంపీలతో సీఐ హతీరామ్‌నాయక్ మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని, ఆతర్వాత ప్రభుత్వ వైద్యశాలకు రెఫర్ చేయాలని సూచించారు. ఎస్సై తాహెర్‌బాబా, పోలీస్ సిబ్బంది ఉన్నారు. బయ్యారం పోలీస్ స్టేషన్‌లో ఆర్ఎంపీలతో గార్ల, బయ్యారం సీఐ రవికుమార్ మాట్లాడారు. నిబంధనకు మించి వైద్యం చేయొద్దన్నారు. ఎస్సై తిరుపతి, ఆర్ఎంపీ వైద్యులు శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, సైదులు, పురుషోత్తం, సతీశ్, ఆర్‌వీ, వెంకన్న, రాఘవేంద్రరావు పాల్గొన్నారు. నెల్లికుదురు జడ్పీహెచ్ఎస్‌లో ఎస్సై సీహెచ్ రమేశ్‌బాబు విద్యార్థులకు సైబర్‌నేరాలు, కొత్త చట్టాలపై అవగాహన కల్పించారు. ఆర్ఎంపీలకు అవగాహన కార్యక్రమంలో ఎస్సై పలు సూచనలు చేశారు.

మల్టీ జోన్-1లో సీఐల బదిలీ

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 9 : మల్టీ జోన్–1లో ఉన్న సీఐలను ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి బదిలీ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా పరిధిలోని డోర్నకల్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా ఉన్న బీ ఉపేందర్‌రావు ఐజీపీ మల్టీజోన్‌కు రిపోర్ట్ చేయగా, ఆయన స్థానంలో ఐజీపీలో వెయిటింగ్‌లో ఉన్న రాజేశ్‌ను నియమించారు. మరిపెడ స్టేషన్ సీఐగా పనిచేస్తున్న హతిరాం బదిలీగాక ఆయన స్థానంలో ఐజీపీలో వెయింటింగ్‌లో ఉన్న రాజ్‌కుమార్‌ను నియమించారు. రామగుండం కమిషనరేట్‌లో పనిచేస్తున్న జగదీశ్‌ను తొర్రూరు పోలీస్ స్టేషన్‌కు సీఐగా బదిలీపై వచ్చారు.

జిల్లాలో ఎస్సైల బదిలీలు

జిల్లా పలువురు ఎస్సైలను బదిలీ చేస్తూ ఐజీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. మరిపెడ ఎస్సై తాహెర్‌బాబా మానుకోట సీసీఎస్‌కు బదిలీ అయ్యారు. కురవి ఎస్సై గోపీ సీసీఎస్ మానుకోట బదిలీ గాక ఆయన స్థానంలో ఖమ్మం కమీషనరేట్ నుంచి సురేష్ నర్సింహులపేటకు వచ్చారు. దంతాలపల్లి ఎస్సై కరుణాకర్ మానుకోట వీఆర్‌కు బదిలీ కాగా, తొర్రూరు రెండో ఎస్సైగా ఉన్న రాజు వచ్చారు. సీరోల్ ఎస్సై విజయ్ మానుకోట డీఎస్‌బీకి బదిలీ, మానుకోట టౌన్ ఎస్సై నగేశ్ వచ్చారు. మానుకోట సీసీఎస్‌లో ఉన్న ఉమ మానుకోట డీఎస్‌బీకి, మానుకోట వీఆర్‌లో ఉన్న వంశీధర్ మానుకోట డీఎస్‌బీకి, మానుకోట వీఆర్‌లో ఉన్న దీపికారెడ్డి మానుకోట రూరల్‌కు, మానుకోట రూరల్‌లో ఉన్న రియాజ్‌ఖాన్ మానుకోట డీఎస్‌బీకి బదిలీ అయ్యారు.

12శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతాం

ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 9 : రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాదిగల పోరాటంతో రిజర్వేషన్‌కు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. 12శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతామని, తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తెచ్చి అసెంబ్లీలో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఏలో కేవలం మాదిగలు, బీలో మాదిగ ఉప కులాలు, సీలో కేవలం మాలలు ఉండేలా జనాభా ప్రకారం వర్గీకరణ చేయాలన్నారు. నరేశ్, మంద శశికుమార్, శ్రీకాంత్, మహేశ్ పాల్గొన్నారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

డోర్నకల్/గూడూరు, ఆగస్టు 9: అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. డోర్నకల్ పట్టణంలో మెయిన్ రోడ్డులో వైన్‌షాపు పక్కన మూతబడిన హోటల్‌లో పీడీఎస్ బియ్యం నిల్వ చేసినట్లు సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. 7 క్వింటాళ్లు (28బస్తాలు) పీడీఎస్ బియ్యం పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పీడీఎస్ బియ్యం కొనుగోలు చేసిన కాలా సుశీల్ కుమార్ జైన్, డీ.శ్రీనుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సంతోశ్ రావు తెలిపారు. ములుగు నుంచి మహబూబాబాద్ మీదుగా ఆంధ్రా వైపు బియ్యం లోడ్‌తో వెళ్తున్న లారీని గూడూరులో పోలీసులు పట్టుకున్నట్లు ఎస్సై గిరధర్ తెలిపారు. పీడీఎస్ బియ్యమా, ప్రభుత్వ బియ్యమా తేల్చేందుకు సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించామని, పూర్తి వివరాలు శనివారం తెలుస్తాయని పేర్కొన్నారు.

డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో అవగాహన కల్పిస్తున్న ఎస్ఎఫ్‌వో

అగ్ని ప్రమాదాలపై ఫోన్ చేయాలి

డోర్నకల్, ఆగస్టు 9: డోర్నకల్ రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం అగ్నిమాపక శాఖ సిబ్బంది అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్‌వో వీరేశ్ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ ప్రదర్శించారు. ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే ఫైర్‌స్టేషన్ హెల్ప్‌లైన్ నంబరుకు ఫోన్‌చేయాలన్నారు. ఎల్ఎఫ్ శ్రీనివాస్, డీవోపీ శ్రీనివాస్, ఎఫ్ఎం సురేశ్ పాల్గొన్నారు.

18న సేవాలాల్ సేన జిల్లా సదస్సు

చిన్నగూడూరు, ఆగస్టు 9: ఈనెల 18న సేవాలాల్ సేన మానుకోట జిల్లా సదస్సు నిర్వహించనున్నట్లు సంఘం మండల అధ్యక్షుడు బాదావత్ సురేష్ తెలిపారు. మేఘ్యా తండాలో కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

తొర్రూరు/మరిపెడ, ఆగస్టు 9: పలు సబ్‌స్టేషన్ల పరిధిలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉండనుంది. రెండో శనివారం తొర్రూరు, హరిపిరాల, చెర్లపాలెం, వడ్డేకొత్తపల్లి సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాల్లో సబ్‌స్టేషన్ నిర్వహణ, లైన్ల నిర్వహణ కారణంగా ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు అంతరాయం ఉంటుందని తొర్రూరు సబ్ డివిజన్ ఏడీఈ మధుసూదన్ తెలిపారు. మరిపెడ సబ్‌డివిజన్ పరిధి సబ్‌స్టేషన్లలో మరిపెడ సెక్షన్ పరిధిలోని ఉల్లెపల్లి, తానంచర్ల, ఎల్లంపేట సెక్షన్ పరిధిలోని ఎల్లంపేట, గిరిపురం నర్సింహులపేట మండలం కౌంసల్యదేవిపల్లి గ్రామాల్లో 33/11కేవీ సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుంచి 10గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏడీఈ లోక్‌నాథ్‌రెడ్డి తెలిపారు.

'ఉపాధ్యాయుడిపై ఆరోపణలు సరికావు'

నెల్లికుదురు, ఆగస్టు 9: డీఎన్‌టీపీఎస్ జామాతండా పాఠశాల హెచ్ఎం విధులకు డుమ్మా కొడుతున్నట్లు వస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తండావాసులు గుగులోత్ రమేశ్, సిద్దులు అన్నారు. అసత్య ఆరోపణలు చేసిన వారిపై చర్యలు తీసు